క్లుప్తంగా

గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాలులో బచ్పన్ పాఠశాలలో యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈసందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. చిన్నపిల్లల వైద్యుడు పూదరి సాయికృష్ణ, ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెంబరలో చిరుత సంచారం

తానూరు: మండలంలోని బెంబర అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన శేపురి గణేశ్ అనే రైతు సోమవారం ఆవులను మేపి పొలం వద్ద కట్టేసి రాత్రి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం పొలం వద్దకు వచ్చి చూడగా లేగదూడ కనిపించలేదు. సమీపంలో కళేబరం కనిపించింది. పక్కనే చిరుత పాదముద్రలు కనిపించాయి. దీంతో అటవీ అధికారులకు సమాచారం అందించారు. నెల కిందట సాయిలుకు చెందిన లేగదూడపైనే చిరుత దాడి చేసింది. తాజాగా చిరుత సంచారంతో గ్రామస్తులు ఆందోళ చెందుతున్నారు.

భూమిని కాపాడుకుందాం

సోన్: పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ భూమిని కాపాడుకుందామని ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. మన భూగ్రహాన్ని మనమే కాపాడుకుందామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విజయవాణి, జ్యోతి, మంగమ్మ, రాధ పాల్గొన్నారు.

వ్యక్తికి జరిమానా

పెంబి: మండలకేంద్రానికి చెందిన పెండల రాజు బైండోవర్ ఉల్లంఘించినందుకు రూ.20వేల జరిమానా విధించినట్లు నిర్మల్ ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. పెంబికి చెందిన రాజు గతంలో నాటు సారా విక్రయిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అతడు బైండోవర్ ఉల్లంఘించి మళ్లీ నాటుసారా విక్రయిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా రూ.20వేల జరిమానా విధించారు. ఎస్సై అభిషేక్, సిబ్బంది ఇర్ఫాన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

తానూరు: మండలంలోని బెంబర కాలనీలో మంగళవారం ట్రాక్టర్‌లో తీసుకొస్తున్న వరిగడ్డికి ప్రమాదశాత్తు విద్యుత్ తీగలు తగలి వరిగడ్డి దగ్ధమైంది. నిజామాబాద్ జిల్లా బోరిగాం గ్రామం నుంచి ట్రాక్టర్‌లో తీసుకొస్తున్న వరిగడ్డికి తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. స్థానికులు వచ్చి మంటలు ఆర్పేలోగా గడ్డి పూర్తిగా కాలిపోయింది.

ఉదయమే పనులకు రావాలి

సోన్: ఎండలు పెరుగుతున్నందున ఉదయమే పనులకు వచ్చి త్వరగా ఇళ్లకు వెళ్లాలని ఇన్‌చార్జి డీఆర్డీవో శ్రీనివాస్ కూలీలకు సూచించారు. మంగళవారం మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ఉపాధి నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు ఏర్పాటు చేసిన టెంట్, మంచినీటి సౌకర్యం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వెల్మల్‌కు చెందిన గడ్డం పోశెట్టి తన తోటలో రూ.3 లక్షలతో చేపట్టిన నాటుకోళ్ల పెంపకం షెడ్డును పరిశీలించారు. ఏపీఎం మంజులరెడ్డి, టీఏ కృష్ణ ఎఫ్ఏ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన వర్షాల నర్సయ్య(47) అనే వ్యక్తి అదృశ్యం కాగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాలిక్ రెహమాన్ తెలిపారు. ఈనెల 18న నర్సయ్య కుటుంబసభ్యులతో ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లి తిరి గిరాలేదు. చుట్టు పక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. మంగళవారం అతడి భార్య పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చెక్కులు పంపిణీ

భైంసారూరల్/కుభీర్: మండలంలోని దేగాం గ్రామంలోని తన నివాసంలో మంగళవారం కుభీర్ మండలంలోని 13 మంది లబ్ధిదారులకు రూ.4.81 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పంపిణీ చేశారు. కుప్టి గ్రామానికి చెందిన ముత్తన్నకు రూ.27,500, సంగీతకు రూ 60వేలు, పార్డి(కె)కు చెందిన సాయన్నకు రూ.44వేలు, మాలేగాంకు చెందిన తుకారాం రూ.21వేలు, వెంకట్‌రెడ్డి రూ.42,500, ముత్యంకు రూ.22500 డొడర్నకు చెందిన మల్లేశ్‌కు రూ.60వేలు, కుభీర్‌కు చెందిన రాజు రూ.42వేలు, చాతకు చెందిన పండరి రూ.60వేలు, హల్దాకు చెందిన రేఖకు రూ. 15,500, విద్యకు రూ.14వేలు, రంగశివుని తండాకు చెందిన బిజ్జుకు రూ.55వేల విలువైన చెక్కులు అందజేశారు. సూర్యకాంత్‌రెడ్డి, శంకర్‌చౌహాన్, సంతోశ్, తదితరులున్నారు.

‘ఇంటర్’లో అదరగొట్టారు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలవగా.. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ప్రతిభ కనబర్చిన వారిని అధ్యాపకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందించారు.

నర్సాపూర్ (జి) కేజీబీవీలో వందశాతం..

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని కేజీబీవీ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ఎస్ఓ వీణ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎ.వైష్ణవి 445 మార్కులు, బైపీసీలో బి.మనూష 431 మార్కులు.. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.రుచిత 967, బైపీసీలో డి.అనూష 990 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరిని సిబ్బంది అభినందించారు.



ఎ.వైష్ణవి బి.మనూష బి.రుచిత డి.అనూష

లక్ష్మణచాంద కేజీబీవీలో..



రాఘవి శైలజ అంకిత లక్ష్మి జె.మనోజ్ఞ

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో రాఘవి 958, శైలజ 957 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 66 మంది విద్యార్థులకు అందరూ ప్రథమ సంవత్సరంలో 50 మంది విద్యార్థులకు గాను 49 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో లక్ష్మి 441, బైపీసీలో అంకిత 422 మార్కులు సాధించారు. ఎస్‌వో నవిత, సిబ్బంది అభినందించారు.లక్ష్మణచాంద సహకార జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సాత్విక్ 960 మార్కులు, బైపీసీలో ఉమ 861 మార్కులు, లత 818 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సాయిరాం 403 మార్కులు, ముత్యం 403 మార్కులు, బైపీసీలో మృదుల 375 మార్కులు సాధించారు.

అదరగొట్టిన పొట్టపెల్లి విద్యార్థి..

ఫస్టియర్ బైపీసీలో మండలంలోని పొట్టపెల్లి(కే)కి చెందిన పల్లవి–శ్రీనివాస్ దంపతుల కుమార్తె జె.మనోజ్ఞ 436 మార్కులు సాధించింది. దీంతో ఆమెను పలువురు అభినందించారు.

కుంటాల మండలంలో..



ఎ.సౌమ్య సీహెచ్. రచన ఎన్. హర్షిక పి. గనుశ్రీ వి. స్వప్న

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 93 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సౌమ్య 986 మార్కులు, బైపీసీలో రచన 967, ఎంఈసీలో హర్షిక 945 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో గనుశ్రీ 458 మార్కులు, బైపీసీలో స్వప్న 431, వినతి 431 మార్కులు, ఎంఈసీలో భోజన్న 416 మార్కులు సాధించారు.

కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100శాతం, ప్రథమ సంవత్సరంలో 60శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తుకారాం తెలిపారు. కల్లూర్ వాసవి కళాశాల మొదటి సంవత్సరంలో 82 శాతం, ద్వితీయ సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయిలు తెలిపారు. కుంటాల చెందిన సమతా వెంకటేశ్ దంపతుల కుమారుడు అర్జున్ ఎంపీసీలో 466 మార్కులు సాధించాడు.

మెరిసిన ఆణిముత్యం

కుంటాలకు చెందిన మట్ట అశ్విని హైదరాబాద్ లోని మహేంద్ర హిల్స్ తెలంగాణ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఎంపీసీలో 462 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఏడో ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని తల్లి శోభ బీడీ కార్మికురాలు కాగా తండ్రి విఠల్ ఉపాధి కోసం కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాడు.



మట్ట అశ్విని కె.వినతి

ఖానాపూర్‌లో విజయకేతనం

ఖానాపూర్: పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 43 మందికి గాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో షేక్ అన్సర్ 942, నిఖిల్ 936 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మహ్మద్ కైఫ్ 420, సిద్దార్థ 409 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ సత్యం తెలిపారు.

పట్టణంలోని ఎంజేపీ బాలికల కళాశాలలో 48 మందికి గాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సౌజన్య 978 మార్కులు, బైపీసీలో తేజస్విని 976, సీఈసీలో రాఘవి 910మార్కులు.. ప్రథమ సంవత్సరం బైపీసీలో ముత్తవ్వ 429, ఎంపీసీలో శరణ్య 462, సీఈసీలో మౌనిక 453 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనా దేవి తెలిపారు.

మస్కాపూర్ కేజీబీవీలో ప్రథమ సంవత్సరం బైపీసీలో దివ్య 430, అమూల్య 414, ఎంపీసీలో నందిని 381 మార్కులు సాధించారని కేజీబీవీ ప్రత్యేకాధికారి సునీత రాణి తెలిపారు.



సౌజన్య తేజస్విని ముత్తవ్వ

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మారియా తజీల్ 901, బైపీసీలో అబ్దుల్ కరీం 896, సీఈసీలో భాగ్యశ్రీ 730, హెచ్ఈసీలో అఖిల 589, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో ఓఏ విద్యార్థి చిన్నా 847, ఏసీపీలో దీపిక 771, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో ఓఏ విద్యార్థి ఆదిత్య 427, ఈటీ విద్యార్థి మనోజ్ 458, ప్రథమ సంవత్సరం సీఈసీలో విజయ్ 326, ఎంపీసీ విద్యార్థి జుఫా అర్ఫిన్ 396, బైపీసీలో జవహర్‌సింగ్ 396, హెచ్ఈసీ విద్యార్థి చందు 230, హెచ్ఈసీ ఉర్దూ మీడియం విద్యార్థి సుఫియా హుస్నా 444 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్ తెలిపారు. ఎంజేపీ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి వరుణ్‌రెడ్డి 969, బైపీసీలో బాలేరావ్ ధీరజ్ 955, సీఈసీలో గణేశ్ 770 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో చరణ్ తేజ్ 424, బైపీసీలో ఈశ్వర్ 361, సీఈసీలో ఉదయ్ 314 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ సంతోష్ తెలిపారు.

సారంగపూర్ మండలంలో..

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామ పీఎం శ్రీ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులం విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో యు.శ్రావ్య 970 మార్కులు, ఎంపీసీలో బి.వనిత 967 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఆర్.అక్షర 434 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో జె.అనన్య 461 మార్కులు సాధించారు. సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 149మంది పరీక్షలు రాయగా 116మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 135 మంది పరీక్షలు రాయగా ఇందులో 71మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 77.85శాతం, మొదటి సంవత్సరంలో 52.59శాతం ఉత్తీర్ణత సమోదైనట్లు ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు.



శ్రావ్య బి.వనిత ఆర్.అక్షర

సోఫీనగర్ గురుకులంలో..



సుప్రియ రాథోడ్ అంజలి బర్మా అక్షయ

నిర్మల్‌రూరల్: ఇంటర్ ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని సోఫీనగర్ గురుకులం విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో లోరెంక సుప్రియ 992, గజ్జిమొల్ల అవంతిక 991, మాలేపు అక్షయ 989, శ్రీహర్షావీన 989, రేగుంట సింధూర 988 మార్కులు సాధించారు. బైపీసీలో రాథోడ్ అంజలి 993, గోర్లేనా అన్విత 986, తునికి శ్రీనిధి 982 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో బర్మా అక్షయ 435 మార్కులు, విజయలక్ష్మి 433, కీర్తన433, వైష్ణవి 432, ప్రథమసంవత్సరం ఎంపీసీలో అలికే షార్వాణి 465 మార్కులు, పుడరి శ్రీవల్లి 465, సంధ్యారాణి 464, ఇ.వర్షిణి 464, ఎ.కీర్తన 463 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థులను ప్రిన్సిపల్ డానియల్, అధ్యాపకులు అభినందించారు.

ముధోల్‌లో..

ముధోల్: మండలకేంద్రంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జే విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 65 మంది పరీక్షలు రాయగా 60 మంది.. ద్వితీయ సంవత్సరంలో 62 మందికి గాను 60 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో సీహెచ్ వినయ్ 951, బైపీసీలో పి.బాలు 937, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎన్.సాయికృష్ణ 435 మార్కులు, బైపీసీలో 398 మార్కులతో ఎం.గంగోళి టాపర్లుగా నిలిచారు.



వినయ్



బాలు

సంక్షిప్త వార్తలు

విచారణ జరపాలని వినతి

ఖానాపూర్: మండలంలోని రంగపేట పంచాయతీ పరిధి కొత్తగూడెంలో వివాదాస్పదం అవుతున్న స్థలం విషయమై సమగ్ర విచారణ జరపాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో స్థలం విషయమై తలెత్తిన సమస్యపై సమగ్ర వివరాల ప్రతులను గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ సుజాతకు అందజేశారు. అంకుశ్‌రావు, రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ‘ఉపాధి’ గ్రామసభలు

సారంగపూర్: మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈనెల 23 బుధవారం నుంచి ఈనెల 28వరకు 15వవిడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరించిన అనంతరం గ్రామసభలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈనెల 23న పెండల్‌దరి, రవీంద్రనగర్, ఇప్పచెలిమ, 24న తాండ్ర(జి), మహవీరత్‌తండా, రాంసింగ్‌తండా, వంజర్, బీరవెల్లి, పొట్యా, ప్యారమూర్, 25న కొట్ల(బి), చించోలి(బి), ధని, కంకెట, దుప్యాతండా, మలక్‌చించోలి, 27న జామ్, బోరిగాం, జౌళి, స్వర్ణ, లింగాపూర్, అర్కాయితండా, కుప్టి, వైకుంఠాపూర్, 28న యాకర్‌పెల్లి, సారంగాపూర్, ఆలూరు, నాగాపూర్, హనుమాన్‌తండా, గోపాల్‌పేట్, అడెల్లి, సాయినగర్ గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయని తెలిపారు. 29నఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

హరిహర క్షేత్రంలో వ్రతం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం మల్లన్నగుట్ట ఆలయంలో అవదూత దత్త పీఠాధిపతి జగద్గురు పరమ పూజ్య గణపతి సచ్చిదానంద స్వామీజీ, ఉత్తర పీఠాధిపతి శ్రీ విజయనంద తీర్థ స్వామీజీ దివ్యఆశీస్సులతో మంగళవారం సామూహిక శ్రీ దత్త అనఘ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్‌రెడ్డి దంపతులు, గురుస్వాములు దేవేందర్ రెడ్డి, సంతోష్, పురుషోత్తం, యువరాజ్, కోశాధికారి వేణుగోపాల్ భక్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

ఖానాపూర్: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలక వర్గ సభ్యులతో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. యాసంగి పంట కొనుగోళ్ల సీజన్ ప్రారంభమైనందున కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మాజిద్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ మహాయజ్ఞానికి ఆహ్వానం

భైంసాటౌన్: అఖిల భారత హనుమాన్ దీక్షా సేవాసమితి, భైంసా విభాగం ఆధ్వర్యంలో కుభీర్ విఠలేశ్వరాలయంలో ఈనెల 28న నిర్వహించే మహాయజ్ఞ కార్యక్రమానికి రావాలని హనుమాన్ స్వాములు మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్‌ను కోరారు. మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానపత్రిక అందించారు.

కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

ఖానాపూర్: నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎస్సై శ్రీవాణి అన్నారు. మంగళవారం మండలంలోని సత్తనపల్లి పంచాయతీ పరిధి రాంరెడ్డిపల్లెలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరిసిన భైంసా కుసుమాలు

భైంసాటౌన్: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని పలు ప్రభుత్వ కళాశాలల విద్యార్థినులు సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలకు చెందిన ఠాగూర్ వైష్ణవి, ఎంపీసీ విభాగంలో వెయ్యి మార్కులకు గాను 983 మార్కులు, చిప్ప భార్గవి 957 మార్కులు సాధించారు. బైపీసీలో జె. స్రవంతి 959 మార్కులు, డి.ప్రతిభ 956 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను పి. విద్యాసాగర 418 మార్కులు, ఎంపీసీలో ఎస్.సింధు 444 మార్కులు పొందినట్లు చెప్పారు. కేజీబీవీకి చెందిన కె.పల్లవి బైపీసీలో 957) మార్కులు సాధించగా.. కళాశాలలో 77శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో జ్యోతి తెలిపారు.

మైనారిటీ గురుకులంలో..

పట్టణంలోని తెలంగాణ మైనా రిటీ బాలుర గురుకుల కళాశాలకు చెందిన అబ్దుల్ రిజ్వాన్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 957 మార్కులు, బైపీసీలో చవాన్ కరణ్ 918 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్స రం బైపీసీలో అబ్దుల్ హసీబ్ 426 మార్కులు, ఎంపీసీలో జీషాన్ ఖురేశి 416 మార్కులు పొందినట్లు ప్రిన్సిపాల్ ఎంఏ జబ్బార్ తెలిపారు.

పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో జె.కిరణ్, 928 మార్కులు, ఎస్.ప్రతిక్ష 924, ప్రథమ సంవత్సరంలో జె.రోషిణి 477, ఎస్.పూజిత, టి.అక్షయ 451 మార్కులు సాధించారు. ఎంఎల్‌టీ విభాగంలో సయ్యద్ సయాన్ 834, కె.అరుణ్‌కుమార్ 800, ప్రథమ సంవత్సరంలో జె.సాహెబ్ రావు 432, జె.రితేష్ 427, ఏసీపీ ద్వితీయ సంవత్సరంలో పి.గణేశ్ 727 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు.



ఠాగూర్ వైష్ణవి



జె. స్రవంతి

కడెం మండల విద్యార్థుల హవా



ఎస్.దుర్గ ఆర్.నాగేశ్వరి జె.నందిని అక్షిత

కడెం: మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఫలితాలు సాధించినట్లు ఎస్ వో విమల పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో జె.నందిని 945, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 944 మార్కులు సాధించినట్లు తెలిపారు. నచ్చన్‌ఎల్లాపూర్ గురుకులంలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్.దుర్గ 979, ఆర్.నాగేశ్వరి 978 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శకుంతల తెలిపారు. కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అక్షిత 929, బి.రమ్య 915, అర్జుమన్ 915, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గంగజల 439, విద్యాసాగర్ 425 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజన్న తెలిపారు.



ఎండీ.అర్జుమన్

కుభీర్ మండలంలో..



జాదవ్ కరణ్ అనుష్క రాజేశ్

కుభీర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 86శాతం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 64శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జాదవ్ కరణ్ 947మార్కులు, అనుష్క 943 మార్కులు, రాజేశ్ 943 మార్కులు సాధించారు.

లోకేశ్వరం ప్రభుత్వ కళాశాలలో..



శ్రావణి అనిరుధ్ రామప్రియ

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 97 శాతం, ప్రథమ సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 108 మంది పరీక్ష రాయగా 105 మంది.. ప్రథమ సంవత్సరంలో 106 మందికి గాను 85 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో శ్రావణి 884 మార్కులు, సీఈసీలో శివాని 668, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అనిరుధ్ 431 మార్కులు, బైపీసీలో రామప్రియ 362, సీఈ సీలో అనికేత్ 372 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

తానూరు కళాశాలలో..



నాగేశ్ సాయిశివాని హెచ్.రాము

తానూరు: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో 66 శాతం, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నాగేశ్ 412 మార్కులు.. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సాయిశివాని 964, బైపీసీలో హెచ్.రాము 977, సీఈసీ ప్రథమ సంవత్సరంలో లక్ష్మీకాంత్ 409 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

దీక్ష కళాశాల విద్యార్థుల ప్రతిభ

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకట్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో జి.శ్రీనిత్య 467, ఇక్ర నూరిన్ 466, మహినూర్ పిర్దోస్ 462, నిఖిల్ 461 మార్కులు, బైపీసీ భాగంలో సామీహ సదా 435, ఫాతిమా ఉన్నిసా బేగం 427, దీపిక 424, అక్షయ 424 మార్కులు, సీఈసీలో రింజిమ్ 488, నీరు కున్వర్ 480 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రోహన్ 991, ఐశ్వర్య 982, కృష్ణ 981 మార్కులు, బైపీసీలో గంగోత్రి 993, సోహ ఫాతిమా 987, అంకుష్ 981, సీఈసీలో 977 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ బృందం, అధ్యాపకులు అభినందించారు.

మామడ కేజీబీవీలో వందశాతం..

మామడ: మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 33 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో తేజస్విని 953 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో శ్రావణి 930 మార్కులు సాధించారు. విద్యార్థినులను ప్రత్యేక అధికారి జ్యోతి అభినందించారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

నిర్మల్‌రూరల్: ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జె.నవ్యశ్రీ 1000 మార్కులకు గాను 993, శ్రీ భావన 991 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కవాల్ ప్రీత్‌కౌర్ 995 మార్కులు, సుమయ్య ఖానం 994, దీప్తి షైనీ 991 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470కి గాను ప్రసూనశ్రీ 468, కీర్తిశ్రీ 468, కృష్ణవేణి 468, సాయిఐశ్వర్య 467 మార్కులతో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను సమ ఫిర్దోస్ 438, నబీల తహరీన్ 438, జోహా మహవిష్ 438, పల్లికొండ బిందు 437, మహవిష్ నీర 437 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు.



సత్తా చాటిన అల్ఫోర్స్ విద్యార్థులతో సిబ్బంది

అందించాలి

ఖానాపూర్: పట్టణ పరిధిలోని నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు దరఖాస్తు ప్రతులను మున్సిపల్ కార్యాలయంలో అందించాలని కమిషనర్ జాదవ్ కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రతి, జిరాక్స్‌లను అందజేయాలని కోరారు.